నమస్తే తెలంగాణ CLASSIFIED

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**WANTED**

★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

**DISTRIBUTORS WANTED**

★Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.
NT-320905-All

**PLOT FOR SALE**



★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

**BUSINESS OFFER**



★మా ఫ్రాంచైసీ ద్వారా ఇంట్లో ఉంటూ Onlineలో మా Products Sales చేస్తూ రోజుకు 1500 to 2000 వరకు సంపాదించుకోండి. Investment: 35,000/-. 8885714703.
NT-320361-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677


## 10 నియోజకవర్గాలు..
# 208 నామినేషన్లు

■ 79 మంది ఇండిపెండెంట్లు ■ 15న ఉపసంహరణ పూర్తయ్యాక అభ్యర్థులపై స్పష్టత

మంచిర్యాల, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ ప్రతి నిధి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 10 అసెంబ్లీ ని యోజకవర్గాల్లో పోటీకి 208 మంది నామినేషన్లు దా ఖలు చేశారు. రికార్డు స్థాయిలో 208 మంది అభ్యర్థులు 330 సెట్ల నామినేషన్ సెట్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కార్యాలయాల్లో అందజే శారు. అత్యధికంగా చెన్నూర్ నియోజకవర్గంలో 30 మంది నామినేషన్లు వేశా రు. బెల్లంపల్లి 25, ఆదిలా బాద్ 24, ముథోల్‌లో 23, మంచిర్యాల, కాగజ్‌న గర్ నియోజకవర్గాల్లో 21 చొప్పునన నామినేషన్లు పడ్డాయి. అతి తక్కువగా బోథ్‌లో 14, ఆసిఫాబా ద్‌లో 15 మంది నామినేషన్ వేశారు. బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ, కాంగ్రెస్‌తో పాటు పలు జాతీయ, ప్రాంతీయ పార్టీల నుంచి బీ-ఫార్మ్ తీసుకొని నామి నేషన్లు వేశారు. దాదాపు 79 మంది ఇండిపెండెంట్లుగా వేయగా, చెన్నూర్‌లో 12, ముథోల్‌లో 11, బెల్లంపల్లి, ఆది లాబాద్‌లో 10 మంది చొప్పున, మంచిర్యాల, కాగజ్‌న గర్, ఆసిఫాబాద్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో ఏడుగురు చొప్పున, నిర్మల్‌లో ఐదుగురు, బోథ్‌లో ముగ్గురు చొప్పున స్వతంత్ర్య అభ్యర్థులుగా నామి నేషన్లు వేశారు. ఈ నెల 13వ తేదీన పరిశీలన, 15వ తేదీన ఉపసంహరణ అనంతరం ఎం త మంది పోటీలో ఉంటారనే విషయంపై స్పష్టత రానున్నది.

| నియోజకవర్గం | అభ్యర్థులు | నామినేషన్ సెట్లు | ఇండిపెండెంట్లు |
|---|---|---|---|
| కాగజ్‌నగర్ | 21 | 31 | 7 |
| ఆసిఫాబాద్ | 15 | 18 | 7 |
| మంచిర్యాల | 21 | 24 | 7 |
| బెల్లంపల్లి | 25 | 46 | 10 |
| చెన్నూర్ | 30 | 53 | 12 |
| ఆదిలాబాద్ | 24 | 31 | 10 |
| బోథ్ | 14 | 27 | 3 |
| ఖానాపూర్ | 17 | 28 | 7 |
| ముథోల్ | 23 | 38 | 11 |
| నిర్మల్ | 18 | 34 | 5 |
| మొత్తం | 20 | 330 | 79 |

### అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ తనిఖీ

సోనాల, నవంబర్ 11 : సోనాల మండలం ఘన్‌పూర్ సమీపంలో గల అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును పోలీస్ ఎలక్షన్ అబ్జర్వర్ ఐజీ అశోక్ గోయల్, జిల్లా ఎన్నికల ఎక్స్‌పెండేచర్ అబ్జర్వర్ ప్రజ్ఞశీల్ జుమ్లే తనిఖీ చేశారు. ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులకు తనిఖీల్లో చేపట్టాల్సిన అంశాలపై సూచనలు ఇచ్చారు. తనిఖీల్లో ఎక్సైజ్ సీఐ రవి, బోథ్ ఎస్ఐ రాము, పోలీస్ ఏఎస్ఐ ధారాసింగ్, ఎక్సైజ్ ఏఎస్ఐ రమేశ్‌నాయక్, హెడ్ కానిస్టేబుల్ మోహన్, పంచాయతీ రాజ్ శాఖ అధికారి రఘువీర్ రెడ్డి ఉన్నారు.

# నేడే దీపావళి

మంచిర్యాల ఏసీసీ, నవంబర్ 11: జిల్లా వ్యాప్తంగా ఆదివారం దీపావళి పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. శనిత్రయోదశి సందర్భం గా మంచిర్యాల పట్టణంలోని మార్కెట్లో ప్ర మిదలను, లక్ష్మీ పూజ సామగ్రిని శనివారం కొనుగోలు చేశారు. అదే విధంగా బాణసం చా దుకాణాల వద్ద సందడి వాతావరణం కనిపించింది. ఈ ఏడాది పండుగ రెండు రోజులు రావడంతో ఆదివారం దీపావళి, సోమవారం లక్ష్మీ పూజలు జరుపుకొని, కే దారీశ్వర స్వామి వ్రతాలు నోముకోనున్నా రు.

**ఆకట్టుకున్న 'ప్రమిదలు'..**

దీపావళి పండుగలో మట్టి ప్రమిదలకు ప్ర త్యేక స్థానం ఉంది. ఈ పండుగకు ఇంటిని దీపాలతో అలంకరించడం ఆనవాయితీ.

**నోము ప్రత్యేకం..**

పట్టణంలోని గుజరాతీలు ఈ పండుగను కాలచౌదష్‌గా నిర్వహిస్తారు. తెలంగాణలో కేదారీశ్వరి స్వామి వ్రతాన్ని జరుపుకుంటా రు. ఈ నోమును ఎంపికపునోము, రాశినో ము అని రెండు రకాలుగా నిర్వహిస్తారు. సంప్రదాయం ప్రకారం కొత్త అల్లుళ్లకు బ ట్టలు, కట్నకానుకలు పెడుతారు. పిండి వం టలు, అప్పాలను ప్రత్యేకంగా చేసుకొని దీ పావళి పండుగను జరుపుకుంటారు.

## బోథ్ ఆర్వో కార్యాలయం సందర్శన



బోథ్‌లో వివరాలు తెలుసుకుంటున్న అబ్జర్వర్ ప్రజ్ఞశీల్ జుమ్లే

బోథ్, నవంబర్ 11: బోథ్‌లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని శనివారం రాష్ట్ర ఎన్నికల వ్యయం విభాగం అబ్జర్వర్ ప్రజ్ఞశీల్ జుమ్లే, శాంతిభద్రతల విభాగం అబ్జర్వర్ అశోక్ గోయల్ సందర్శించారు. ఆర్వో చాహత్ బాజ్‌పాయ్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ఏర్పాట్లపై ఆరా తీశారు. అభ్యర్థుల వ్యయం వివరాల పరిశీలన ఎలా జరుగుతుందని ఆరా తీశారు. అనంతరం అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు ఘన్‌పూర్ వద్దకు వెళ్లి అక్కడ తనిఖీల తీరును పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వారి వెంట తహసీల్దార్ సుభాష్‌చందర్, ఎస్ఐ రాము, ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవి, రఘువీర్‌రెడ్డి, ఏఎస్ఐ ధారాసింగ్, మోహన్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మంత్రి అల్లోల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు, యువకులు

దిలావర్‌పూర్, నవంబర్ 11: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు, యువకులు కొప్పుల రాము, గోపు రాము వారి అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ నియోజకవర్గంతో పాటు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. దేశంలో బీజేపీ కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని విమర్శించారు. అక్కడ చేయని నాయకులు ఇక్కడ అమలు చేస్తామని చెబుతున్న వారి మాటలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పీవీ రమణరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు పాల్దే అనిల్, దనే రవి, కోడే నవీన్, శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, సప్పల రవి, తదితరులు పాల్గొన్నారు.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్లు



అమ్మవారిని దర్శించుకుంటున్న రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్లు

బాసర, నవంబర్ 11 : బాసర సరస్వతీ అమ్మవారిని శనివారం రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్లు గౌతమ్ సింగ్ ఐఏఎస్, సుబ్రచక్రవర్తి ఐపిఎస్, పాటిల్ చిన్మయి ప్రభాకర్ ఐఏఎస్, రితురాజ్ రవి ఐపీఎల్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారిని అధికారులు ఆలయ మర్యాదాలతో స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన వైదిక బృందం ఆధ్వర్యంలో అమ్మవారి తీర్థప్రసాదాలు ఆశీర్వచనాలు అందజేశారు.

# ఆదివాసీ సంప్రదాయాలు చరిత్రకు నిజమైన ఆనవాళ్లు

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 11: ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలు చరిత్రకు నిజమైన ఆనవాళ్లు అని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఈ దండారీ ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ కానుకలను కూడా అందజేసిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే జోగు రామన్న ఆదిలాబాద్ రూరల్ మండలంలోని గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆదివాసీ గ్రామాల్లో నిర్వహిస్తున్న దండారీ ఉత్సవాల్లో ఎమ్మెల్యే జోగు రామన్న పాల్గొంటూ ఆదివాసులతో కలిసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాలాభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేశారన్నారు. 70 ఏళ్ల పాలనలో కాంగ్రెస్, బీజేపీ ప్రజలకు సేవ చేయకుండా స్కాములు చేస్తూ పబ్బం గడుపుతున్నారని, మంచి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వంపై విషంచిమ్మే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సంక్షేమానికి పునాదులు వేసిన కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేసేందుకు కారు గుర్తుకు ఓటు వేసి మరింత అభివృద్ధికి పాటు పడాలన్నారు. ఆదివాసుల సంక్షేమానికి అడ్డుపడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ అని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావ్ నోటి వెంట ప్రతి ఒక్కరూ వింటున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గండ్రత్ రమేశ్, మాజీ ఎంపీపీ జగదీశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమ్ర రాజు, పరమేశ్వర్, రమణ, జంగు పటేల్, రవి పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌రూరల్: దండారీ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జోగు రామన్న

### పోలింగ్ కేంద్రాల పరిశీలన

బోథ్, నవంబర్ 11: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కౌఠ(బీ), వజ్జర్, కేశవ్‌గూడ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలను శనివారం ఎన్నికల పరిశీలకుడు జీబీ పాటిల్ పరిశీలించారు. కేంద్రాల్లో కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన వెంట ఎస్ఐ రాము, సీనియర్ అసిస్టెంట్ శ్యాం సుందర్ రెడ్డి, ఆర్ఐ సుభాష్ ఉన్నారు.